# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 75 ప్రకాశం, ఆదివారం 14- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-







## రెవెన్యూకు షాక్..! సచివాలయాలకు సర్కార్ కీలక ఆదేశం



**నెల్లూరు కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమలలోకి వచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ప్రస్తుత కూటమి సర్కార్ కీలక మార్పులు చేస్తోంది. సచివాలయాల ప్రక్షాళన, సిబ్బంది మార్పులతో పాటు వారి విధుల్లోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా సచివాలయాల సిబ్బంది ప్రతీ సమస్యకూ రెవెన్యూ శాఖ అధికారుల్ని ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా కీలక సర్కులర్ జారీ చేసింది.

రాష్ట్రంలో గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలలో రెవెన్యూ శాఖ సేవల కోసం వచ్చే దరఖాస్తులను డిజిటల్ అసిస్టెంట్లు /వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు ఎవరి అనుమతి లేకుండానే నేరుగా స్వీకరించి, ప్రాసెస్ చేయాలని ప్రభుత్వం సర్కులర్ జారీ చేసింది. కొన్ని గ్రామ,వార్డు సచివాలయాలలో డిజిటల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తులను ముందుగా గ్రామ రెవెన్యూ అధికారి ,వార్డు రెవెన్యూ కార్యదర్శి,సర్వేయర్ పరిశీలించకుండా స్వీకరించడం లేదని ఫిర్యాదులు వస్తున్నట్లు తెలిపింది.

ఇది గ్రామ /వార్డు సచివాలయాల ప్రాథమిక లక్ష్యమైన, పౌరులకు వారి ఇంటి వద్దే త్వరితగతిన, పౌరహితస్ఫూర్తితో సేవలను అందించాలన్న ఉద్దేశ్యానికి విరుద్ధమని సర్క్యులర్‌లో పేర్కొంది. కాబట్టి ఈసారి నుంచి రెవెన్యూ శాఖ సేవల కోసం వచ్చే దరఖాస్తులను డిజిటల్ అసిస్టెంట్లు, వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు నేరుగా స్వీకరించి ప్రాసెస్ చేసేందుకు అనుమతి మంజూరు చేసింది. కాబట్టి ఏ పౌరుడు సంబంధిత సేవల కోసం సచివాలయానికి వచ్చినా,/సర్వేయర్ లేదా ఇతర అధికారుల సూచనలు కోసం వేచి లేకుండా, అన్ని డిజిటల్ అసిస్టెంట్లు ఆ దరఖాస్తులను స్వీకరించి, ప్రాసెస్ చేయాలనే ఆదేశాలను ఇచ్చారు.

దరఖాస్తులను తిరస్కరించడం, ఆలస్యం చేయడం లేదా షరతులతో స్వీకరించడం పూర్తిగా నిషేధించినట్లు సర్కులర్ లో పేర్కొన్నారు. ఈ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించిన సిబ్బందిపై కఠినమైన చర్యలను తీసుకుంటారు. జిల్లా కలెక్టర్లు ఈ ఆదేశాల అమలు కోసం సంబంధిత ఫీల్డ్ స్థాయి సిబ్బందికి వెంటనే తగిన సూచనలు జారీ చేయాలని, జిల్లా జిఎస్ డ బ్ల్యూఎస్ అధికారులు, డి డి ఓలు, ఎం జి ఓ/యు జి ఓలు తమ పరిధిలోని గ్రామ / వార్డు సచివాలయాలలో సూచనలను చేశారు.

## కలెక్టర్ రాజబాబును కలిసిన ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** నగరంలోని కలెక్టర్ గారి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజ బాబును ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనులు , సమస్యలను గురించి పలు అంశాలపై వారితో చర్చించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మానుగుంట ఆదినారాయణ రెడ్డి వర్ధంతి వేడుకలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** మాజీ మంత్రి శాసనసభ సభ్యులు మానుగుంట ఆదినారాయణ రెడ్డి 37 వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం మాచవరం గ్రామంలో ఘనంగా శని వారం నిర్వహించారు. మాజీ



మంత్రివ మానుగుంట మహీధర్ రెడ్డి తన తండ్రికి పూలమాలనువేసి నివాళు లర్పించారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోనీ మానుగుంట అభిమానులు పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే తల్లిదండ్రులు కోల్పోయిన ఓ అభాగ్య చిన్నారి





**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....** చిన్న వయసులోనే తల్లిదండ్రులు కోల్పోయిన ఓ అభాగ్య చిన్నారి పరుచూరు విధుల్లో బస్టాండులో భిక్షాటన చేస్తున్న దయనీయ పరిస్థితిని గుర్తించిన ఇంకొల్లు సీఐ రమణయ్య, కారంచేడు ఎస్సై ఎస్ కే ఖాదర్ బాషా చిన్నారి యెక్క పరిస్థితిని గమనించి వెంటనే ఆ చిన్నారిని సంరక్షణకు తీసుకుని ఆ బాలిక యెక్క దయనీయ పరిస్థితిని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ దృష్టికి తీసుకుని వెళ్ళగానే వెంటనే స్పందించిన సాగర్ ఈ విషయాన్ని ప్రకాశం జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు డి నీలిమ దృష్టికి తీసుకువెళ్లలే తీసుకుని వెళ్ళగానే స్పందించిన జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు డి నీలిమ బాలిక యొక్క రక్షణ సంరక్షణ నిమిత్తంఒంగోలు సి సి ఐ జాబిల్లి హోమ్ లో చేర్పించడం జరిగినది, ఒంగోలుబొమ్మరిల్లు నిర్వాహకులు ఎస్.కె కాశీం భాష,, రాజ్యలక్ష్మి బాలికను పాఠశాలలో చేర్పించడం జరిగింది....

# కేసును ఛేదించడం చేతకాక విమర్శలా,

**వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,**

**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా....** వైయస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది టీడీపీ హయాంలో....ఇపుడు అధికారంలో ఉన్నది టీడీపీ నాయకత్వంలోని కూటమి సర్కారేనని, అయినా ఇంకా ఈ కేసును ఛేధించలేక కేసులోకి జగన్ ను లాగడం శోచనీయమని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్కాపురం పట్టణ టీడీపీ నాయకులు..... వివేకానందరెడ్డి హత్య కేసును జగన్ కు ముడిపెడుతు మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. టీడీపీ నేతలకు చేతనైతే తమ సర్కార్ చేత ఈ కేసు విచారణ పూర్తి చేయించాలని హితువు పలికారు. ఆ పని చేతకాని టీడీపీ నేతలకు అకారణంగా జగన్ పై ఆరోపణలు చేసే నైతికత లేదని సూచించారు. టీడీపీ సర్కార్ చేతకాని తనంవల్లే ఈ కేసు ఇంకా పరిష్కారంకాలేదన్నారు. చంద్రబాబు నందమూరి ఫ్యామిలీలో ఎన్నో గొడవలు ఉన్నాయని టీడీపీ నేతలు ముందు వాటి గురించి ఆలోచిస్తే బాగుంటుందని, వైయస్ ఫ్యామిలీ గొడవల గురించి మాట్లాడటం మానుకోవాలని సూచించారు. ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చే యావత్తు రాష్ట్రాన్ని తన కుటుంబంగా జగన్ చూసుకొన్నారని, అలాంటి వ్యక్తి కుటుంబ సభ్యులకు ద్రోహం చేశాడని టీడీపీ నేతలు ఆరోపించడం వింతగా ఉందన్నారు. ఎవరు మంచివారు ఒక్కసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుంటుందని సూచించారు. వెన్నుపోట్ల చరిత్ర చంద్రబాబుకు ఉందని, అందర్నీ ప్రేమించే చరిత్ర వైయస్ కుటంభానికి ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు.



టీడీపీ నేతలు చంద్రబాబు కుటుంబ గొడవలు, ఆయన చేసిన వెన్నుపోటు రాజకీయాలను చూసుకొంటే మంచిందని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు......

## అమరావతి రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ కీలక సమావేశం

రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని, ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడు తుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర్ణయిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉ న్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

## వాలంటరీల (రోడ్డు సేఫ్టీ వారియర్స్) ద్వారా ప్రజలలో రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పెద్దారవీడు పోలీసు వారు





**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా.......** ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు , రోడ్ల పైన జరిగే ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా వినూతన రీతిలో రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమాల నిర్వహణలో మేము కూడా పాల్గొంటాం అవగాహన కల్పిస్తాం ప్రజల ప్రాణాలను కాపాడిన వారమవుతాం అంటూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రోడ్ సేఫ్టీ వారియర్స్ గ్రూపులు ఏర్పాటు చేసి తద్వారా ప్రజల్లో రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తత కలిగించుటకు చేసిన చర్యల్లో భాగంగా ఈరోజు పెద్దారవీడు ఎస్సై వి సాంబశివయ్య, వారి సిబ్బంది మరియు పెదారివీడు మండల రోడ్ సేఫ్టీ వారియర్స్ సభ్యులు కలసి దేవరాజు గట్టునుండి భూ రెడ్డి పల్లి జంక్షన్ వరకు పెట్రోలింగ్ నిర్వహించి వాహనదారులకు రోడ్డుమీద ప్రయాణించే సందర్భాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, దాని వలన జరిగే నష్టాలను వాహనదారులకు వివరిస్తూ ప్రతి ఒక్క మోటార్ బైక్ నడిపే వ్యక్తులు మరియు వెనక కూర్చున్న వ్యక్తులు అందరూ తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాల్లో ప్రయాణించాలని, అతివేగం ప్రమాదాలకు అతి చేరువకు తీసుకొని వెళుతుందని మిత వేగంతో ప్రయాణించాలని, రాంగ్ రూట్లో వెళ్లవద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తగిన కౌన్సిలింగ్ వాహనదారులకు ఇవ్వడం జరిగినది మరియు ప్రజలలో రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్త చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించకపోతే ఆర్థికంగా శారీరకంగా మరియు ప్రాణాలను కూడా కోల్పోవాల్సి వస్తుందని కుటుంబ ఆర్థిక వ్యవస్థలు కూడా పాడైపోతాయని ఎవరైనా తగిన జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి వాహనాలు సీజ్ చేయటం మరియు అధిక మొత్తంలో జరిమానాలు విధించడం జరుగుతుందని అందరూ జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్సై వి సాంబశివయ్య వాహనదారులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది...

## కంభంలో నవోదయ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** కంభంలో నవోదయ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కంభంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నవోదయ పరీక్షలకు పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కంభం మండలం ఎస్సై బి. నరసింహారావు మాట్లాడుతూ నవోదయ పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.....

## ఘనంగా రథయాత్ర



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** పట్టణంలోని ఇస్కాన్ నెల్లూరు ఆధ్వర్యంలో 10వ శ్రీశ్రీ గౌర – నితాయ్ (కృష్ణ – బలరామ్) రథయాత్రను కావలి శాసనసభ్యులు కృష్ణారెడ్డి జెండాను ఊపి శనివారం ప్రారంభించారు. రథయాత్ర ఘనంగా జరిగింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలనుఅల రించాయి. భక్తులతో కలిసి ఆయన కోలాటం ఆడి అలరించారు. రథయాత్రలో పాల్గొన్న ఆయనకు ఇస్కాన్ సభ్యులు, భక్తులు ఘన స్వాగతంను పలికారు. ఆయన రథంతో పాటు నడిచారు. పెద్ద ఎత్తున విచ్చేసిన ప్రజలకు అభివాదం చేసుకుంటూ రథయాత్రలో పాల్గొన్నారు

## భారత్‌కు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందన్న అనిల్ చౌహాన్



ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని మాటలతో యుద్ధాలను గెలవలేమని, స్పష్టమైన చర్యల ద్వారానే విజయం సాధ్యమని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, తామే విజయం సాధించామని ఆ దేశం ప్రకటనలు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణ, ప్రణాళిక, వేగంగా కచ్చితమైన నిర్ణయాలను అమలు చేయడం ద్వారానే నిజమైన దృఢత్వం లభిస్తుందని అన్నారు. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని, దానివల్ల తరుచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు తలెత్తుతున్నాయని పాకిస్థాన్‌కు పరోక్షంగా బదులిచ్చారు. అదే సమయంలో, మనకు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండటం, సాయుధ దళాల నైపుణ్యం, దృఢమైన వ్యవస్థలు భారత్‌కు బలమని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు అందిపుచ్చుకుంటున్నాయని తెలిపారు. ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందిందని కొనియాడారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితులనూ ఉపేక్షించేది లేదని, ఎవరి తప్పులకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో జరిగేవని, ఇప్పుడు సాంకేతికతదే కీలక పాత్ర అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఎంపీ మాగుంటను కలిసిన గ్రంధాలయ చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** నగరంలోని మాగుంట కార్యాలయం లో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నుగ్రంథాలయం చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక రుసుముల వసూలుపై కఠిన చర్యలు

### గ్యాస్ ఏజెన్సీలకు జాయింట్ కలెక్టర్ నోటీసులు

**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**రసీదులో పేర్కొన్న మొత్తానికి మించి వినియోగదారుల నుంచి అధిక రుసుములు వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై జాయింట్ కలెక్టర్ కఠిన చర్యలను చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లాలోని కొన్ని గ్యాస్ ఏజెన్సీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రాచర్ల గ్రామంలో ఉన్న స్వర్ణ భారత్ గ్యాస్ ఏజెన్సీ, గ్రామీణ విట్రాక్ పరిధిలో పనిచేస్తున్న బీపీసీఎల్ ) డీలర్ వినియోగదారుల నుంచి అదనపు చార్జీలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందడంతో ఈ చర్యలను తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశిస్తూ జాయింట్ కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వినియోగదారులను మోసం చేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఉల్లంఘనలు కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులు అధిక రుసుముల వసూలుపై ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

## కొడాలి నానిపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘాటు విమర్శలు



కొడాలి నానిపై రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'రెడ్ బుక్' పేరు వింటేనే కొడాలి నాని గజగజ వణికిపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. శనివారం అమరావతిలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. గతంలో జగన్‌ను సంతోషపెట్టేందుకు తమ పార్టీ నేతలను కొడాలి నాని నోటికి వచ్చినట్లు దూషించారని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం రెడ్ బుక్ పేరు చెప్పగానే భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన నిర్ణయం తీసుకుందని, దీనిపై వైసీపీ నేతలు చేస్తున్న సంతకాల సేకరణ ఒక నాటకమని మంత్రి విమర్శించారు. 2024 ఎన్నికల్లో పార్టీ కేవలం 11 సీట్లకే ఎందుకు పరిమితమైందో తెలుసుకునేందుకు సంతకాల సేకరణ చేస్తే బాగుంటుందని హితవు పలికారు. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం విశాఖపట్నాన్ని గంజాయికి హబ్‌గా మార్చేసిందని వాసంశెట్టి ఆరోపించారు.

## కుప్పం నియోజకవర్గం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్ ను నూకవరం టిడిపి నాయకులు దాచర్ల వెంకట్రావు



**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** ఉమ్మడి ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కుప్పం నియోజకవర్గం ఇన్చార్జి కంచర్ల శ్రీకాంత్ ను ఆయన నివాసములో వలేటివారిపాలెం మండలంలోని నూకవరం తెలుగు దేశం పార్టీనాయకులు దాచర్ల వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం, నెల్లూరు జిల్లాల క్రైమ్ కౌంటర్ దినపత్రిక ఇన్చార్జి కంచర్ల మల్లికార్జున రావు పాటు పలువురు ఉన్నారు.

## మాజీ మంత్రి బాలినేని కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎం.ఎన్.రెడ్డి కుటుంబ సభ్యులు....

### నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి... హైదరాబాద్...

**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** మాజీ మంత్రి,జనసేన రాష్ట్ర నాయకులు,ప్రకాశం జిల్లా టైగర్ బాలినేని శ్రీనివాసరెడ్డి ని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మాజీ డి ఆర్ యు సి సి మెంబర్,బాలినేని అభిమాని ఎమ్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..బాలినేని శ్రీనివాసరెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో విరాజిల్లి,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఎమ్ ఎన్ రెడ్డి, కుటుంబ సభ్యలతో పాటు సోదరి,సరితా జనార్దన్ రెడ్డి, మరియు ఇంకో సోదరి బేస్తవారిపేట మండలం పిట్టకాయ గుల్ల గ్రామానికి చెందిన మూర? బాల సుబ్బారెడ్డి,శ్రీలక్ష్మి , బాలినేని కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు...





## సామాజికవేత్త శరత్ బాబుకు హెచ్ డబ్ల్యు, జె ఏ లో స్థానం



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, హ్యూమన్ వెల్ఫేర్ అండ్ జస్టిస్ అసోసియేషన్ డైరెక్టర్ పీయూష్ శర్మ.,ఢిల్లీ , వి. శరత్ బాబును పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ గా హెచ్ డబ్ల్యు అండ్ జేఎలో నియమించారు. ఇందుకు సంబంధించిన అధికారిక ధృవపత్రంను శరత్ బాబుకు సంస్థ అంద జేశారు .ఈ సందర్భంగా పలువురు శరత్ బాబును అభినందించారు. శరత్ బాబు కొన్ని దశాబ్దాలుగా సామాజిక సేవలో నిరంతరాయంగా పనిచేస్తున్నారు. రక్తదాతగా., గుప్తదాతగా, పేద విద్యార్థులకు పలు సేవలను అందించారు. ఇంతటి ఉదాత్తమైన వ్యక్తిని హ్యూమన్ వెల్ఫేర్ అండ్ జస్టిస్ అసోసియేషన్ లో పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ గా నియమించబడటం వల్ల పేదలకు,అభాగ్యులకు మరింత విస్తృతమైన సేవలను అందించే అవకాశం శరత్ బాబుకు కలుగుతుందని ఆయన మిత్రులు,హితులు అంటున్నారు.







క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా... రోజు శ్రీ మార్కాపూర్ వారి ఆదేశాముల మేరకు నాగిరెడ్డి ఫార్మ్ హౌస్ నందు కాపలాదారుగా వున్నా పొన్నర్సు. దేవసహాయం తన ఫార్మహౌజ్ లో కంది పొలంలో చుట్టూ వైర్ చుట్టి కరెంటు పెట్టి అడవి పందిని చంపి ఇంట్లో పెట్టి ఉండగా మార్కాపూర్ . నాగరాజు, . రవికుమార్ వెళ్లి మాంసం సీజ్ చేసి ముద్దాయిని %ఖతీతీవర్% చేసి సానికవరం విలేజ్ సర్పంచ్, విలేజ్ ప్ర, వెటర్నరీ సర్జన్ ప్రవల్లిక వారి స్టాఫ్ సమక్షములో అడవి పంది మాంసమును పంచనామా, పోస్టుమార్టమ్ చేసి వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపూర్ నాగరాజు, రవి కుమార్, ప్రొటెక్షన్ వాచెర్స్ వెంకటరమణ, శివరామరాజు, స్నేక్ క్యాచర్ నిరంజన్ పాల్గొన్నారు...


## ఏపీ ప్రభుత్వం విద్యార్థుల కిట్ల కొరకు 830 కోట్లు విడుదలకు ఆమోదం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' పేరుతో స్టూడెంట్ కిట్లు పంపిణీ చేయడానికి పరిపాలనా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమానికి మొత్తం ?830 కోట్లు కేటాయించగా, అందులో కేంద్ర ప్రభుత్వ వాటా ?157 కోట్లుగా ఉంది. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి అందే అవకాశం కల్పించనున్నారు.

ఈ కిట్లలో పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, నోట్‌బుక్‌లు, డిక్షనరీలతో పాటు యూనిఫాం క్లాత్, బ్యాగ్, బెల్ట్, షూలు వంటి అన్ని అవసరమైన వస్తువులు ఉంటాయి. ప్రభుత్వం ఈ కిట్లను నేరుగా విద్యార్థులకు పంపిణీ చేయడంతో పాటు, యూనిఫాం కుట్టు ఛార్జీలను కూడా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయనుంది. ఇది విద్యార్థులకు సమగ్ర సహాయాన్ని అందించేలా రూపొందించిన పథకం.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఈ కిట్లు గణనీయమైన ఆర్థిక భారాన్ని తగ్గిస్తాయని అధికారులు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు అమలు చేసినప్పటికీ, ఈసారి మరింత విస్తృతంగా మరియు సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇది విద్యారంగంలో ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పవచ్చు.

మొత్తంగా ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును మరింత బలోపేతం చేసే అవకాశం ఉంది. కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యంతో అమలవుతున్న ఈ పథకం విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని పెంపొందించడంతో పాటు, తల్లిదండ్రులపై ఆర్థిక ఒత్తిడిని తగ్గించి విద్యను మరింత అందుబాటులోకి తెస్తుంది.



## డ్వాక్రా మహిళలు నెలకు రూ.12 వేల వరకూ సంపాదించే ఛాన్స్

మహిళా సాధికారత కోసం.. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. అందులో భాగంగానే డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాయి. ఈ డ్వాక్రా సంఘాలలోని మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తూ.. వ్యాపారాలు చేసుకునేలా, ఆర్థిక అవసరాలు తీర్చుకునేలా సహకారం అందిస్తూ.. అండగా ఉంటున్నాయి. అయితే డ్వాక్రా సంఘాలలో సభ్యులుగా ఉండి.. సొంత వ్యాపారాలు చేసుకోవాలనుకునే మహిళలకు ఏపీ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) సహకారంతో అలాంటి వారికి అండగా నిలిచేలా కార్యక్రమాలు చేపడుతోంది. సొంతంగా వ్యాపారం చేసుకోవాలనుకునే డ్వాక్రా మహిళలకు రుణాలు అందించటంతో పాటుగా.. వారికి మార్టులు, దుకాణాలు సైతం కేటాయిస్తోంది. దీని ద్వారా డ్వాక్రా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది డీఆర్డీఏ. ఈ మార్టులు, దుకాణాల ద్వారా డ్వాక్రా మహిళలు ఉద్యోగులు, వ్యాపారులుగా మారి.. స్వయం ఉపాధి కూడా పొందుతున్నారు.

ఇందులో భాగంగా విజయనగరం జిల్లాలోని డీఆర్‌డీఏ సంస్థ, జిల్లా సమాఖ్యలు కలిసి మన పంట, మన వంట.. మన ఆరోగ్యం పేరుతో డ్వాక్రా సంఘాలలోని మహిళలకు దుకాణాలు కేటాయిస్తున్నాయి. ఇప్పటికే విజయనగరం కార్పొరేషన్ పరిధిలో నాలుగు మినీ కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. వీటికి తోడుగా మెగా మార్టులను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఈ దుకాణాలు, మార్టులలో అన్ని రకాల సరుకులు దొరికేలా చర్యలు తీసుకున్నారు. డ్వాక్రా సంఘాలు అందించే డబ్బుతో వీటిని నిర్వహిస్తున్నారు. వారినే ఉద్యోగులుగా నియమించారు.




మరోవైపు డీఆర్డీఏ కేటాయిస్తున్న ఈ దుకాణాలలో డ్వాక్రా సంఘాల మహిళలు ఉద్యోగులుగా ఉంటారు. 15 నుంచి 18 మంది డ్వాక్రా మహిళలను ఉద్యోగులుగా నియమించారు. వీరికి ప్రతి నెలా ఆరు వేల రూపాయల నుంచి 12 వేల రూపాయల వరకూ వేతనం చెల్లిస్తోంది డీఆర్డీఏ. అవసరం మేరకు అదనంగా మరికొంతమందిని కూడా ఉపయోగించుకుంటున్నట్లు విజయనగరం జిల్లా డీఆర్డీఏ అధికారులు వెల్లడించారు. ఈ దుకాణాల పర్యవేక్షణ కోసం ఏపీఎంలను సైతం నియమించారు. అలాగే ఈ మార్టులు, దుకాణాల ద్వారా రోజుకు 60 వేల వరకూ వ్యాపారం జరుగుతుండగా.. విక్రయాలు మరింత పెంచేలా అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.

## 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి: మంత్రి నిమ్మల రామానాయుడు



ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెలిగొండ ప్రాజెక్టు పనులు వేగవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రోజువారీ లక్ష్యాలను మరింత పెంచి, 2026 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి నల్లమల సాగర్‌ను కృష్ణా నది జలాలతో నింపే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లాలోని ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి, అధికారులు మరియు కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ??దేశాల మేరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్‌లో దాదాపు 18 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మంత్రి నిమ్మల రామానాయుడు కాంప్లెక్స్ లైనింగ్ పనులను స్వయంగా తనిఖీ చేశారు. టన్నెల్ లైనింగ్, ఫీడర్ కెనాల్ నిర్మాణం, డైవర్షన్లు మరియు పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గత 18 నెలల్లో టన్నెల్స్‌లో 3 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు పూర్తయినట్టు వివరించారు. ప్రస్తుతం రోజుకు 12 మీటర్ల లైనింగ్ పని జరుగుతోందని, నాలుగు గాంట్రీలతో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

ప్రాజెక్టు ప్రస్తుత పనులతో పాటు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణానికి మరో రూ.4 వేల కోట్లు అవసరమని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రాజెక్టును ప్రాధాన్యతగా తీసుకొని పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందుతుందని ఆయన గుర్తు చేశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలకు నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇన్ని పెండింగ్ పనులు ఉండగా, మునుపటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రాజెక్టును పూర్తయినట్టు చెప్పి జాతికి అంకితం ఇవ్వడం ఎంతో విడ్డూరమని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఇది ప్రజలను మోసం చేసినట్టున్నదని, అలాంటి చర్యలు ఎంత వింతగా ఉన్నాయో ఆలోచించాలని ఆయన సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టును నిజంగా పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## ఒంగోలు సమీపంలో 11 ఎకరాల ఈనాం భూముల్లో ఎర్రజెండాలు

**ఇంటి స్థలాల కోసం భారీగా తరలివచ్చిన పేదలు**
**జాతీయ రహదారిపై బైఠాయించిన మహిళలు**
**సీపీఐ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం**
**నాయకత్వం వహించిన రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా నేత నారాయణ**

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 13 : ఒంగోలులో ఇళ్లు లేని పేదలకు స్థలాలను కేటా యించా లని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం భూపోరాటానికి దిగారు. ముక్తినూతలపాడు సమీపంలోని ఈనాం భూముల్లో చెట్లను తొలగించి పార్టీ జెండాలను పాతారు. 186, 187, 188 సర్వే నెంబర్లలోని 11 ఎకరాల ఈనాం భూమిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన పేదలు చెట్లు, రాళ్లను తొలగించి చదును చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణతోపాటు, ఇతర సీపీఐ ముఖ్యనాయకుల నేతృత్వంలో ఈ భూపోరాటం చేశారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు భూముల వద్దకు వచ్చి వెంటనే ఖాళీ చేయాలని కోరగా పేదలు ససేమిరా అన్నారు. అక్కడి నుంచి వెళ్లేది లేదని భీష్మించుక్కూర్చున్నారు. ఆ భూముల వద్దకు చేరుకున్న పోలీసులు సీపీఐ నాయకులను, పేదలను బయటకు పంపేందుకు ప్రయత్నించడంతో కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు, సీపీఐ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ సీపీఐ నాయకులు, పేద మహిళలు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. సమస్య పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయం వద్దకు రావాలని విజ్ఞప్తి చేయడంతో ఘటనా స్థలం నుంచి పేదలు భారీ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఒంగోలు అర్బన్ తహసీల్దార్ పిన్నిక మధుసూదన్‌లు చర్చలు ప్రారంభించారు. అర్హులైన పేదలు ఉంటే సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించి ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అందుకు సంబంధించి



లబ్ధిదారుల జాబితాను ఇవ్వాలని సీపీఐ నాయకులను ఆర్డీవో కోరారు.

అధికారులపై మండిపడ్డ ఈశ్వరయ్య

కల్యాణ మండపాలు, పెట్రోలు బంకులు, హాస్పిటల్స్ నిర్మాణాలకు భూములను ఆక్రమిస్తే స్పందించని రెవెన్యూ అధికారులు పేదలు ఇంటి స్థలం కోసం పోరాడుతుంటే దౌర్జన్యం చేయడం ఏమిటని ఈశ్వరయ్య ప్రశ్నించారు. ఒంగోలు నగరంలో 20ఏళ్ల క్రితం పేదలకు ఇంటిస్థలాలు ఇచ్చారని, వాటిలోని కుటుంబాలు పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చుచేసి 20వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చినా రెండేళ్లుగా ఆ స్థలాల్లో ఒక్క ఇటుక పేర్చలేదన్నారు. ఇంటి స్థలాల కోసం భూపోరాటం చేస్తుంటే పోలీసులు డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరించి దొంగల్లాగా చూడడం దుర్మార్గంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆర్.వెంకట్రావు, శ్రీరామ్ శ్రీనివాసులు, ఆర్.రామకృష్ణ, మౌలాలి సాలర్, నల్లూరి మురళి, ఎం.విజయ, ముత్తన అంజయ్య, దాసరి అంజయ్య, సుబ్బారెడ్డి, నూనె జగన్మోహన్‌రావు, ప్రభాకర్, అనంతలక్ష్మి, కట్టా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో కార్యకర్తల కృషి వల్లే బీజేపీ గెలిచిందన్న మోదీ

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మలుపు అని ఆయన అభివర్ణించారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్‌ను ఓడించడానికి క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి కారణమని ఆయన పేర్కొన్నారు.తిరువనంతపురంలో గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ కార్యకర్తలను ఆయన అభినందించారు. కేరళ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఇదే విషయాన్ని తిరువనంతపురం ప్రజలు విశ్వసించారని అన్నారు. తిరువనంతపురం అభివద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బీజేపీ కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ నేతలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను తాను చాలాసార్లు ప్రశ్నించానని, వారి పాలన నుంచి ప్రజలు బయటపడాలని కోరుకున్నారని అన్నారు. ఈ ఫలితాలు కూడా అదే విషయాన్ని తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. మొత్తం 101 వార్డుల్లో బీజేపీ 50 స్థానాల్లో గెలుపొందగా, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు 2 స్థానాల్లో విజయం సాధించారు.

# సినిమా



## చిరంజీవి, మోహన్‌బాబు అన్నదమ్ములుగా నటించిన సినిమా ఏదో తెలుసా?

టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గురించి మాట్లాడితే ముందుగా గుర్తొచ్చేది వారి మధ్య నడిచిన కోల్డ్ వార్, బహిరంగ వివాదాలే. ఇద్దరూ 40 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగుతూ, తమ తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. వీరిద్దరి మధ్య స్నేహం ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో పోటీ తారాస్థాయికి చేరి, పరిశ్రమను కుదిపేసిన విషయం తెలిసిందే. వజ్రోత్సవాల సమయంలో వీరి మధ్య జరిగిన వాగ్వాదం.. ఆ తర్వాత 'మా' ఎన్నికల వరకు ఆ ప్రభావం కొనసాగింది. అయితే, ఈ ఇద్దరు దిగ్గజాలు ఒకప్పుడు చాలా సన్నిహితంగా ఉండేవారు. అంతేకాదు, కలిసి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు కూడా! వాటిలో చాలా వరకు చిరంజీవి హీరోగా, మోహన్ బాబు విలన్‌గా నటించారు. కానీ, వీరు ఇద్దరూ కలిసి అన్నదమ్ములుగా నటించిన సినిమా ఒకటి ఉంది. ఆ అరుదైన చిత్రమేమిటో, దాని విశేషాలేంటో చూద్దాం.

'పట్నం వచ్చిన పతివ్రతలు'!

చిరంజీవి, మోహన్ బాబు కలిసి అన్నదమ్ములుగా నటించిన ఆ ఏకైక సినిమా 'పట్నం వచ్చిన పతివ్రతలు'. ఈ సినిమా 1982లో విడుదలైంది. ఇందులో మోహన్ బాబు అన్నగా, చిరంజీవి తమ్ముడిగా నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఇది 'పట్టణక్కె బంద పత్నియరు' అనే కన్నడ సినిమాకు తెలుగు రీమేక్. మౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా పూర్తిగా కుటుంబ కథా చిత్రంగా, కామెడీ ప్రధానంగా సాగింది.

చిరంజీవి జోడీగా రాధిక, మోహన్ బాబు జోడీగా గీత నటించారు. ఈ సినిమా విడుదలైన తర్వాత బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇద్దరు అగ్ర నటుల కెరీర్‌కు ఈ చిత్రం మంచి బ్రేక్‌ను ఇచ్చింది. ఈ సినిమా తర్వాత వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయి. 80, 90వ దశకంలో చిరంజీవి వరుస విజయాలతో టాలీవుడ్‌లో నంబర్ వన్ హీరోగా ఎదిగారు. ఆయన దూకుడును ఆపడం ఎవరి వల్లా కాలేదు. సరిగ్గా అదే సమయంలో మోహన్ బాబు ఒకే ఒక్క సినిమాతో చిరంజీవికి గట్టి పోటీనిచ్చారు.

చిరంజీవి నటించిన 'బిగ్ బాస్' (1995) సినిమాతో పోటీగా మోహన్ బాబు నటించిన 'పెదరాయుడు' సినిమా విడుదలైంది. 'బిగ్ బాస్' ఫ్లాప్ టాక్ తెచ్చుకోగా, 'పెదరాయుడు' బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇది వీరిద్దరి కెరీర్‌లో ఉత్కంఠ రేపిన అతిపెద్ద పోరుగా మిగిలిపోయింది. ఏది ఏమైనా, ప్రస్తుతం ఇండస్ట్రీలో ఒకరికొకరు పోటీగా నిలిచే ఈ ఇద్దరు దిగ్గజాలు ఒకప్పుడు అన్నదమ్ములుగా కలిసి నటించిన 'పట్నం వచ్చిన పతివ్రతలు' సినిమా వారి పాత స్నేహ బంధానికి ఒక గుర్తుగా నిలిచింది.






## చలి చంపేస్తుందా..?

శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే చలి వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది. ఫలితంగా జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఆరోగ్య సమస్యలు దాడి చేస్తాయి. కాబట్టి ఈ కింది పానీయాలు తీసుకోవడం ద్వారా మీ శరీరాన్ని ఈ కాలంలో వెచ్చగా ఉంచుకోవచ్చు. తద్వారా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు. ఆ పానీయాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచే పానీయాలు ఇవే..

అల్లం %-% పసుపు టీ

అల్లం, పసుపు శరీరాన్ని లోపలి నుంచి వేడి చేసి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటితో తయారు చేసిన పానియం జలుబు, దగ్గును నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఈ శీతాకాలంలో ఈ టీ తాగడం మంచిది.

పసుపు పాలు

పసుపు పాలు శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, దగ్గు, జలుబు వంటి సమస్యలను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. జలుబు వల్ల కలిగే ఛాతీ నొప్పిని కూడా తగ్గిస్తుంది.జీలకర్ర నీరు

శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి జీలకర్ర నీటిని తాగవచ్చు. జీలకర్ర నీటిని తయారు చేయడానికి, ఒక టీస్పూన్ జీలకర్రను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఆ నీటిని మరిగించి తాగితే సరి.

బెల్లం, జీలకర్ర నీరు

శీతాకాలంలో మీ శరీరాన్ని లోపలి నుంచి వెచ్చగా ఉంచడానికి, శరీర బలాన్ని కాపాడుకోవడానికి బెల్లం, జీలకర్ర నీరు తాగవచ్చు. బెల్లం, జీలకర్ర నీళ్లు శరీర జీవక్రియను పెంచుతుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

వేరుశెనగ సూప్

ఈ సూప్‌లో ప్రోటీన్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా, శక్తివంతంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది ఎముకలు, కండరాలకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.




## తొక్కే కదా తీసి పారేస్తున్నారా.

చలికాలం వచ్చిందంటే ఎక్కడ చూసిన నారింజ పండ్లు కనిపిస్తాయి. వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. అయితే చాలా మంది పండును తిని, దాని తొక్కలను చెత్తబుట్టలో వేస్తారు. కానీ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నారింజ తొక్కలు పండు కంటే ఎక్కువ శక్తి, పోషకాలు, అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఈ తొక్కలలో విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, కాల్షియం వంటి ఆరోగ్యకరమైన సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. నారింజ తొక్కల ద్వారా లభించే 8 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం:

రోగనిరోధక శక్తికి బూస్ట్

నారింజ తొక్కలలో నారింజ పండు కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది శరీరంలో వైరస్‌లు, బ్యాక్టీరియాలకు వ్యతిరేకంగా రక్షణను పెంచుతుంది. ముఖ్యంగా చలికాలంలో తరచుగా వచ్చే జలుబు, ఇన్ఫెక్షన్లు, అలసటను నివారించడంలో నారింజ తొక్కలతో తయారు చేసిన టీ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.జీర్ణ సమస్యలకు పరిష్కారం

నారింజ తొక్కలు కడుపు నొప్పికి సహజ నివారణగా పనిచేస్తాయి. వీటిలోని ఫైబర్ కంటెంట్ గ్యాస్, ఎసిడిటీ, అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఇవి ప్రేగులను శుభ్రపరచి, మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది.

బరువు తగ్గడంలో సహాయం

మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే, నారింజ తొక్కలు మీకు సహాయపడతాయి. వీటిలోని ఫైబర్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఎండిన నారింజ తొక్కలతో చేసిన టీ లేదా పౌడర్ శరీరంలోని కొవ్వును కరిగించే ప్రక్రియను చురుకుగా చేస్తుంది. ఇది ఆకలిని నియంత్రించి, కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది.

గుండెకు రక్షణ

నారింజ తొక్కలో లభించే ఫ్లేవనాయిడ్లు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడతాయి. అందువల్ల ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో తోడ్పడతాయి.

మధుమేహ నియంత్రణ

నారింజ తొక్కలలోని ప్రత్యేక సమ్మేళనాలు గ్లూకోజ్ జీవక్రియను నియంత్రించడంలో సహాయపడతాయి. లైట్ టీ రూపంలో వీటిని తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు. ఎందుకంటే ఇది చక్కెర పెరుగుదలను తగ్గిస్తుంది. సమతుల్య శక్తి స్థాయిలను నిర్వహించడానికి ఉపయోగపడుతుంది.

మెరిసే చర్మం కోసం

నారింజ తొక్కలలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని ఇంట్లో ఎండబెట్టి పొడి చేసి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించినప్పుడు, ఇది చర్మంపై అదనపు నూనెను తొలగిస్తుంది. మొటిమలు, మచ్చలను తగ్గిస్తుంది. ఫలితంగా చర్మం సహజంగా ప్రకాశవంతంగా తాజాగా మారుతుంది.

బాడీ డిటాక్స్

## మెస్సీని కలవడానికా ? లేక బ్యాట్ పట్టడానికా?

భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీ సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ ముగిసిన తర్వాత కొద్ది రోజులు కుటుంబంతో గడపడానికి యునైటెడ్ కింగ్‌డమ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే డిసెంబర్ 13న ఆయన తన భార్య, ప్రముఖ బాలీవుడ్ నటి అనుష్క శర్మతో కలిసి ముంబై ఎయిర్?పోర్టులో దర్శనమిచ్చారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో కోహ్లీ తిరిగొచ్చిన సమయంపై అనేక ఊహాగానాలు మొదలయ్యాయి.

మెస్సీని కలవడానికే వచ్చారా?

ప్రస్తుతం ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ 14 ఏళ్ల తర్వాత మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చారు. డిసెంబర్ 13 తెల్లవారుజామున 2 గంటలకు కోల్‌కతాకు చేరుకున్న మెస్సీ, సాల్ట్ లేక్ స్టేడియాన్ని సందర్శించారు. లక్షలాది మంది అభిమానుల మధ్య కేవలం 20 నిమిషాలు గడిపిన తర్వాత, ఆయన మధ్యాహ్నం కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. సరిగ్గా మెస్సీ భారత్‌లో ఉన్న సమయంలోనే కోహ్లీ ముంబైకి చేరుకోవడంతో ఆయన మెస్సీని కలవడానికే వచ్చారని అభిమానులు పెద్ద ఎత్తున ఊహించడం మొదలుపెట్టారు.

కోహ్లీ రాకకు అసలు కారణం ఇదే

అయితే, కోహ్లీ మెస్సీని కలవడానికి ముంబైకి రాలేదని తేలింది. త్వరలో జరగబోయే విజయ్ హజారే ట్రోఫీ 2025/26 కోసం సన్నాహాలు మొదలుపెట్టడానికే ఆయన భారత్‌కు తిరిగి వచ్చారు. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ ధృవీకరించిన దాని ప్రకారం.. కోహ్లీ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఢిల్లీ జట్టు తరపున కొన్ని విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లలో ఆడనున్నారు.

దేశవాళీ క్రికెట్ ఆడటం తప్పనిసరి

జాతీయ జట్టుకు ఆడనప్పుడు తప్పనిసరిగా దేశవాళీ మ్యాచ్‌లలో ఆడాలని బీసీసీఐ జాతీయ ఆటగాళ్లకు నిబంధన పెట్టింది. ఈ నిబంధన ప్రకారమే కోహ్లీ కూడా ఢిల్లీ తరపున విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంది. ఈ దేశవాళీ మ్యాచ్‌లలో ఆడిన తర్వాతే ఆయన వచ్చే ఏడాది ఆరంభంలో జరగబోయే న్యూజిలాండ్ సిరీస్‌లో పాల్గొననున్నారు.

కోహ్లీ ఇటీవల సౌతాఫ్రికా సిరీస్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీతో కలిపి 100కు పైగా సగటుతో ఏకంగా 302 పరుగులు చేశాడు. అంతకుముందు ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో రెండు డక్‌లు చేసిన కోహ్లీపై సందేహాలు మొదలైనా, సౌతాఫ్రికా సిరీస్‌లో అదరగొట్టి 2027 వన్డే ప్రపంచకప్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.



## తన బౌలింగ్ పై నిషేధం పడే అవకాశం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 మినీ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. ఈ వేలంలో మొత్తం 77 ఖాళీ స్లాట్‌లను భర్తీ చేయడానికి ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు పోటీపడనున్నాయి. షార్ట్‌లిస్ట్ అయిన ఆటగాళ్ల జాబితాలో భారత ఆల్‌రౌండర్ దీపక్ హుడా ఉన్నప్పటికీ వేలానికి సరిగ్గా ముందు అతనికి ఒక ఊహించని పరిణామం ఎదురైంది. సందేహాస్పద బౌలింగ్ యాక్షన్ ఉన్న ఆటగాళ్ల జాబితాలో దీపక్ హుడా పేరు ఇంకా కొనసాగుతోంది. ఈ విషయం ఐపీఎల్ ఫ్రాంచైజీలకు ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ అతడిని ఏదైనా జట్టు కొనుగోలు చేసినా, ఐపీఎల్ 2026 సీజన్‌లో బౌలింగ్ చేయకుండా నిషేధం పడే అవకాశం ఉంది.

30 ఏళ్ల దీపక్ హుడా ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో రాజస్థాన్ తరపున ఆడుతున్నాడు. గత ఐపీఎల్ సీజన్‌లో లాగే, అతను ఇప్పటికీ బీసీసీఐ సందేహాస్పద బౌలింగ్ యాక్షన్ జాబితాలో ఉన్నాడు. ఈ నెల 16న జరిగే వేలానికి ముందు, దీపక్ హుడా బౌలింగ్ యాక్షన్‌కు సంబంధించిన ఈ ముఖ్యమైన సమాచారాన్ని బీసీసీఐ ఐపీఎల్ ఫ్రాంచైజీలకు తెలియజేసింది. హుడా పార్ట్-టైమ్ ఆఫ్-స్పిన్ బౌలింగ్ చేస్తాడు.

గత ఐపీఎల్ సీజన్‌లో దీపక్ హుడా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున ఏడు మ్యాచ్‌లు ఆడాడు, అయితే ఆ మ్యాచ్‌లలో అతడు ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. అయినప్పటికీ, అప్పటి నుంచి అతను బీసీసీఐ దేశవాళీ టోర్నమెంట్‌లలో ఆరు ఓవర్లు బౌలింగ్ చేశాడు. హుడా చివరిసారిగా డిసెంబర్ 8న జార?ండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌలింగ్ చేశాడు. ఆ మ్యాచ్‌లో అతను 3 ఓవర్లు వేసి 24 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశాడు. మళ్లీ అతని బౌలింగ్ యాక్షన్ పై ఎవరైనా అనుమానం వ్యక్తం చేసి బీసీసీఐ ద్వారా పిలవబడితే, ఐపీఎల్‌లో బౌలింగ్ చేయకుండా అతనిపై నిషేధం విధించే అవకాశం ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com